# పందెం

## నందగిరి ఇందిరాదేవి

**తె**లంగాణ నేలపై కలం పట్టి, కథా రచనకు శ్రీకారం చుట్టిన తొలి రచయిత్రి నందగిరి ఇందిరాదేవి. ఈమె *1919* సెప్టెంబర్‌లో జన్మించారు. ఆ రోజులలో బి. ఏ వరకు చదువుకున్నారు. హైదరాబాద్‌లో ఆంధ్ర యువతీమండలి వ్యవస్థాపకులలో యీమె వొకరు. స్త్రీ విద్యకోసం తాపత్రయపడిన సంఘ సంస్కరణాభిలాషి వడ్లకొండ నరసింహారావు యీమె తండ్రి. సంసారపక్షమైన ఇతి వృత్తాలలో, ఆధునిక భావాలతో ఇందిరాదేవి అనేక కథలు రాశారు. ఈమె ప్రస్తుతం అమెరికా, టెక్సాస్ స్టేట్‌లోని డల్లస్ నగరంలో వుంటున్నారు. రచనా కాలం *1941* (గృహలక్ష్మి).

**ఆ**నాటి సాయంకాలం స్నేహితులంతా సేటు రాజా రాం ఇంట్లో విందారగించి కులాసాగా కబుర్లు చెప్పు కుంటూ కూర్చున్నారు. వివిధ విషయాలను చర్చిస్తు న్నారు. ఉత్సాహంగా సేటు రాజారాం తెల్లటి పర్పుమీద ఉన్న పట్టుదిండ్లకొరిగి హుక్కా పీలుస్తున్నాడు అవసర మని అనుకున్నచోట్ల తానుకూడా పాల్గొంటూ దగ్గర నిలువడి యున్న నౌఖరు లక్ష్మన్ కాళీయైన గాజు గ్లాసులో వైను నింపుతున్నాడు. స్నేహితులు సేటు బలవంతం చేయాలని బెట్టుసరిగానే కాళీ చేస్తున్నారు పాత్రలు. సేటు "లక్ష్మన్! వేపారం బాగా సాగుతున్న ట్లుందే!' అన్నాడొక స్నేహితుడు. 'అవును మరి లేకపోతే ఇంత ఖరీదు గల వైను తెప్పించటం సామాన్యమా' అన్నాడు మరొకడు. లక్ష్మన్ అందిచ్చిన గ్లాసు తీసు కుంటూ సేటు కూడా గ్లాసులోనిది కొద్దిగా చప్పరించి స్నేహితులవంక చూచి మందహాసం చేశాడు.

గ్లాసులు కాళీకావటంతో ఉత్సాహం ఇనుమ డించింది అందరికీ. అంతకు ముందు దాకా చర్చిస్తున్న విషయం మళ్ళీ ఎత్తుకున్నారు.

'మీరు ఏమన్నా అనండి! యావజ్జీవం ఖైదు శిక్ష అనుభవించటం చాలా ఘోరం. అంతకంటె రెండు నిమిషాల్లో ప్రాణం పొయ్యేటట్లు ఉరితీయటం మంచిది' అన్నాడు రాంలాల్ పట్టుదలగా.

'బతికితే బలుసాకయినా తినొచ్చు. అసలే లేకుండా అంతమొందటంకంటె ఎట్లాగో ప్రపంచం మీద ఉండ డం నయం' అన్నాడు నరోత్తందాసు. 'ఏమీ స్వేచ్ఛ లేక జీవితాంతం వరకు ఆశలన్నీ చంపుకొని బతికి బాధపడటం కంటె ఉరిశిక్ష అనుభవించడం చులకన గాదూ" అని తాను కూడా ఒక సమిధ వేశాడు సేటు.

'ఈ రెండు శిక్షలూ నాగరికత గల దేశాల్లో గర్వ మయినవి. నెమ్మదిగానో తొందరగానో వ్యక్తుల ప్రాణా లు తీయటమే ఈ రెంటి ఉద్దేశం. కాని తప్పుచేసిన వాళ్ళను మంచిమార్గంలో ప్రవేశ పెట్టటానికి బదులు సంఘంలో నుండి వాళ్ళను పూర్తిగా అంతమొంది చండం దెబ్బ తగిలిన వేలును పూర్తిగా కోసివేయటం వంటిది' అన్నాడు లలితా ప్రసాదు చేతిలోని సిగరెట్టు బూడిద దులుపుతూ. 'నిజమే! ఈ రెంటిలో నాకయితే యావజ్జీవ శిక్షే నయమనిపిస్తుంది' అన్నాడు నరోత్తం

**ఆణిముత్యాలు**

దాసు. సేటు వంక చూస్తే సేటు తన మాటను పడ గొట్టాలని అన్నట్లుగా అనుకొని 'యావజ్జీవం ఏమి టోయి? ఒక ఐదేండ్లు ఉండలేవు! ఏకాంతంగా యావజ్జీవం గడపాలంటే మాటలా?' అన్నాడు సేటు పూర్తిగా వాదనలోకి జొరబడి. ఇద్దరికీ తమ మాట నెగ్గాలన్న పంతం ఎక్కువయి వాదన ముదురుతోంది. స్నేహితులు వాళ్ళకు పొగవేస్తున్నారు తాము తమాషా చూస్తో.

'ఐదేళ్ళు కాదు పదేళ్ళుంటాను నువ్వు ఎట్లా చెప్పితే అట్లా' అన్నాడు నరోత్తందాసు.

'ఆ! పందెం! రెండు లక్షలు!' అన్నాడు సేటు ఉద్రే కం పట్టలేక.

## నేను

ఉవ్వెత్తుగా ఎగిసిపడే ఉత్తుంగ తరంగాన్నీ
ఆకాశంలోని నక్షత్రాలను-
అవనిమీద సమస్త ప్రాణులను-
అరమోడ్పు కన్నులతో-
ఒక్క తృటిలో-
వీక్షించగల నేర్పరిని.
ఉత్తుంగ శిఖరాల నుండి-
అథః పాతాళం వరకు-
ఏకంగా-
ఒక్క బిగిలో-
నడువగలిగిన-
నేర్పరిని - కూర్పరిని
నేత్రద్వయం మూసుకొన్నా-
శ్రవణేంద్రియాలు ఆదమరచినా-
మనోనయనంతో-
సమస్త ప్రపంచాన్నీ వీక్షించగలిగిన-
గొప్పదార్శనికుణ్ణి.
అంతేకాదు-
సిందూ సైకత తీరాలలో వినిపించే
వేణువును
కడలి గర్భంలోని ఆణిముత్యాలను-
కనిపించే కారుమబ్బులను-
వెలికి తీయగల-
చీల్చివెలుగును ప్రసాదించగల-
సాహసిని - అశాజ్యోతిని
ఒక్క మాటలో చెప్పాలంటే-
నేను-
ప్రకృతిని అధిగమించగల-
ప్రాణిలోని-
లోలోపల-
అవాఙ్మనస గోచరమైన-
అంతరంగాన్ని
అనంతాన్ని

-డా॥ ధూర్జటి వేంకటబాలాజి

'ఓ సిద్ధం! నువ్వు రెండు లక్షలు గుమ్మరించాలి మరి?' అన్నాడు నరోత్తందాసు.

'తప్పకుండా?' అన్నాడు సేటు.

ఇంకేముంది? వ్యవహారం ముదిరింది. సేటు రాజారాం తోటలో పదేళ్ళపాటు ఏకాంతవాసం నరోత్తం దాసు అనుభవించేటట్లు తదుపరి నరోత్తందాసుకు సేటు రెండు లక్షలు ఇచ్చేటట్లు ఒప్పందం చేయించారు స్నేహితులు.

సేటు అంతా అయిపోయ్యాక కళ్ళు తెరిచాడు. "ఎంత పని జరిగింది. ఎందుకు వచ్చినట్లు ఈ రెండు లక్షల దండుగ!" అన్నాడు స్నేహితులతో. స్నేహితు లందరూ రెండు లక్షల కొరకు వెనుకకు పొయ్యే పీనాసి అని బనాయించేరు. సేటు సిగ్గుతో మారు మాట్లాడక ఒప్పందం అంగీకరించాడు.

తోటలో ఒక గది ప్రత్యేకించారు నరోత్తందాసు కొరకు. సరిగ్గా పదేళ్ళకు ఏ రెండు నిమిషాలు తక్కువ యినా కూడా రెండు లక్షలు చెల్లించే బాధ్యత సేటుకు ఉండదు. ఖైదీకి కావలసిన వస్తువులు ఆర్డరు వ్రాసి తెప్పించుకోవచ్చు. పుస్తకాలు, బట్టలు, భోజనం వగైరాలు. అతనికి బాహ్యప్రపంచంతో ఏమాత్రం సంబంధం ఉండకుండా ఈ వస్తువులన్నీ కిటికీద్వారానే వెళ్ళవలసి ఉండేవి. ఖైదీ కావాలంటే ఉత్తరాలు వ్రాసు కోవచ్చు.

మొదటి సంవత్సరమంతా చాలా విసుగుగా, విచారంగా గడిపాడు ఖైదీ. ఎన్నోసార్లు ఏడవటం కూడా వినబడేది అక్కడి చౌకీదారుకి. రెండు మూడేళ్ళు గడిచాక ఈ ఒంటరి జీవితానికి అలవాటు పడ్డాడు. రాత్రింబగళ్ళు చదవటమే చదవటం. ఖైదీ కావాలెనని వ్రాసి పంపిన పుస్తకాలు తెప్పించలేక అవస్థ పడేవాడు సేటు. తన స్థితిని గురించి విచారపడటానికి సమయమే చిక్కక పోయేది ఖైదీకి.

ఒకనాడు సేటుకు ఖైదీ పరిభాషలో ఒక ఉత్తరం వ్రాశాడు. ఆ ఉత్తరం ఆయా భాషల వచ్చిన వాళ్ళకు చూపెట్టుమని తప్పులు లేకుండా సరిగా ఉన్నట్లయితే తోటలో శంఖు ఊదమని వ్రాశాడు. అట్లాగే శంఖం ఊదారు.

సేటు రాజారాంకు ఇదంతా చూస్తే చాలా ఆశ్చర్య మైనది. ఈ ఏకాంతవాసం పదేళ్ళపాటు అనుభవించ పోతాడా? నేను రెండు లక్షలియ్యబోతానా అనుకున్నా డు సేటు. మొదటి సంవత్సరంలోనే భరించలేక ఆత్మ హత్య చేసుకుంటాడని ఆశించిన సేటు చూస్తుండగానే

నాలుగేళ్ళు గడిచిపోవటం, అందులో ఖైదీ ఏ మాత్రం ఒంటరితనం 'బాధ' అనుభవించటం లేదని తెలుసుకొని కిటకిట పడ్డాడు.

రేపు ఉదయం వరకు పదేళ్ళు నిండుతాయి. మా ఒప్పందం ప్రకారం అతనికి 'రేపు నేను రెండు లక్షలు గుమ్మరించాలి' అనుకున్నాడు సేటు. కాలం అంతా ఒక్కతీరుగా ఉండదు. పదేళ్ల క్రితం రోజుకు ఐదువందలు సంపాదించే సేటుకు ఇవ్వాళ యాభై రూపాయలు రావటం కష్టంగా ఉన్నది. వ్యాపారం నష్టం వచ్చి సన్నగిల్లటం మూలానా రెండు రూపాయలు రెండు లక్షలు సమానంగా ఖర్చు పెడుతున్నాడు. 'రేపు ఎట్లాగూ ఇయ్యటం తప్పదు. ఇస్తే ఇంక నేను బిచ్చమెత్తుకోవాల్సిందే?' అంటూ ఎటూ తోచక పచార్లు చేస్తున్నాడు తనగదిలో. 'నేననుకున్నట్లు వీడు చచ్చిపోతే ఎంత బాగుండేది' ఏ దిగులు లేకుండా!' అని గొణిగాడు మళ్ళీ! ఇంతలో గడియారం రెండు కొట్టింది. కిటికీలో నుండి బయటికి చూచాడు. దట్టంగా చీకటి ఉన్నది. సన్నగా తుంపర పడుతోంది. చప్పున పెట్టెదగ్గరకు వెళ్ళి ఎర్రటి ముఖమలు ఒరలో మెరిసిపోతున్న చిన్న కరవాలం మొలలో దోపుకుని తాళపు చెవుల గుత్తి పట్టుకొని బయలుదేరాడు. తోటలోకి వెళ్ళి చేతిలోని టార్చి వెలిగించి చౌకీదారును పిలిచాడు. వాడు పలకలేదు అంతరాత్రి. 'మొదలు అనుమానం చౌకీదారు మీద పడుతుంది. తరువాత ఎట్లాగయినా తప్పించుకోవచ్చు' అని మొలలో ఉన్నకత్తిని చూచుకున్నాడు. మెల్లిగా గది దగ్గరకు వచ్చాడు. బల్లమీద లాంతరు వెలుగు కిటికీలో నుంచి కనబడుతున్నది. టేబిలు దగ్గర కుర్చీలో ఖైదీ కూర్చున్నాడు కిటికీ వేపు వెన్ను చేసి, ఐదు నిమిషాలు గడిచాయి. ఖైదీ కదలనేలేదు. 'పదేళ్ళ నుండి ఇట్లా కదలక కూర్చోటం అలవాటయింది కాబోలు' ననుకున్నాడు సేటు. కిటికీ తలుపు చప్పుడు చేశాడు. అయినా కదల్లేదు. సేటు తలుపు తాళం తీశాడు. పదేళ్ళ కింద వేసిన తాళం, తీస్తుంటే కిర్రు కిర్రుమన్నది తాను తాళం తీస్తే ఎంత ఆశ్చర్యంగా చూస్తాడో లేక ఏమన్నా అంటామోననుకున్నాడు. కాని అతడు కదలనన్నా కదలలేదు. గడ్డం జుట్టు బాగా పెరిగింది. చిక్కి శల్యమయి ఉన్నది అతని శరీరం. సూర్యరశ్మి లేక ఒళ్ళంతా పండుబారింది. టేబిలు మీద అన్నీ తెరిచిన పుస్తకాలు కుప్పలుగా పడి ఉన్నవి. అతని ఒళ్ళోకూడా ఒక పుస్తకం ఉన్నది. చదువుతూ చదువుతూ నిద్ర పోయినట్లున్నది అనుకున్నాడు సేటు. 'ఇప్పుడు పొడిచి వేయటం చాలా చులకనయిన పని' అని టేబిలు వంక చూడగానే ఒక కాగితం మీద ఏదో వ్రాసి ఉన్నది.

అది తీసి దీపం వెలుతురులో చదవటం మొదలు పెట్టాడు.

'నేను రేపు ఉదయం బంధవిముక్తుణ్ణి అవుతాను. నాకు స్వేచ్ఛవస్తుంది. కాని నేను ఈ గది వదిలి వెళ్ళడానికి ముందు కొన్ని విషయాలు నీకు విశదీకరించడం అవసరం.

ప్రపంచం అంతా పెద్దవాళ్ళన్నట్లు మిథ్య. ఈ స్వేచ్ఛ, ఈ జీవితం బుద్బుద ప్రాయాలు. ప్రపంచం పై పై మెరుగులతో నిండి ఉన్నది. ఇట్లాంటి బూటకపు ప్రపంచంలో జీవించటం నాకిష్టం లేదు.

ఈ పదేళ్ళబట్టి నేను ఐహిక సుఖాలన్నిటినీ పుస్తకాల ద్వారా అనుభవించాను. తోటల్లో విహరించాను. ఆరామాల్లో విశ్రాంతి తీసుకున్నాను. స్త్రీలను ప్రేమించాను. యాత్రలు సేవించాను. చూడదగినవి చూశాను. వినదగినవి విన్నాను. అంతా అనుభవమయినది నాకు.

నీ పుస్తకాల వల్ల జ్ఞానం సంపాదించాను. నేను మీ అందరికంటె తెలివి గల వాడనయ్యానన్న నమ్మకం బాగా కుదిరింది.

కాని పుస్తకాలు ఈ జ్ఞానం అంతా వ్యర్థం. ఎంతటివాడికయినా చావు తప్పదు. అందం, చందం, ధనం, ధాన్యం తెలివి, గొప్పతనం అంతా చెల్లు దీనితో.

ప్రపంచం అబద్ధాన్ని నిజం అంటుంది. పై మెరుగులన్నీ నిజమయిన అందం అని నమ్ముతుంది. ఇట్లాంటి లోకమే స్వర్గమని ఆనందిస్తుంది.

నాకు ప్రపంచం మీద విసుగు పుట్టింది. ఇవేవి నన్నాకర్షించవు. కొన్నాళ్ళ క్రింద రెండు లక్షల ఆస్తి కోసం ఎన్నో కలలు కన్నాను. అనుభవించినట్లే ఆనందించాను. కాని నేడు నాకవి అనవసరం. కనుక నేను నిర్ణీత సమయం కంటే ముందుగా వెళ్ళిపోయి మన ఒప్పందం విచ్ఛేదం చేస్తున్నాను.

సేటు ఇదంతా చదివి కాగితం అక్కడ పడవేసి 'నూరేళ్ళు జీవించు నాయనా' అని నెమ్మదిగా వెళ్లిపోయినాడు. తెల్లవారి చౌకీదారు ఖైదీ పరారయ్యాడని బిక్కమొహం వేసుకొని చెప్పాడు.

రాజారాం సేటు బల్లమీద ఉన్న రెండు లక్షల ఒప్పందం వ్రాసిన పత్రం వంక ఒకమాటు చూచి డ్రాయిరులో పడేశాడు. ■